గిరిజన రిజర్వేషన్లు యథావిధిగా అమలు చేయాలని వినతి

ఆర్డీఓకార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు

మిర్యాలగూడ, మే 27: జనాభా దామాషా ప్రకారం జీఓ ఎంఎస్ నంబర్.33 ప్రకారం 2022లో అమలు చేసిన గిరిజన 10 శాతం రిజర్వేషన్ యథావిధిగా అమలు చేయాలని కోరుతూ బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో ఏఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్ మాట్లాడుతూ కొందరు గ్రూప్-1 అభ్యర్థులు కోర్టుకు వెళ్లడంతో పాత రిజర్వేషన్ 6 శాతం అమలు చేయాలని కోర్టు సూచించడంతో గిరిజనులు తీవ్ర నష్టపోతారని పేర్కొన్నారు. గిరిజన రిజర్వేషన్లు యథావిధిగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మక్లానాయక్, జైత్రంనాయక్, సీతారాంనాయక్, బాలు, వెంకన్న, దాస్య, సురేశ్, వెంకన్న, శశిధర్, నరేశ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మర్రిగూడ,మే 27 : మండలంలోని యరగండ్లపల్లి జడ్పీ హైస్కూల్‌కు చెందిన 2003-04 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని మండలకేంద్రంలోని ఓ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించుకున్నారు. పాఠశాలలో కలియ తిరుగుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 20 ఏండ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమ్మేళనంలో చదువు నేర్పిన గురువులకు పూలమాల,శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఐతపాక జంగయ్య,చల్లం పాండురంగారావు, వడ్లకొండ తిరుపతయ్య, ఎలిమినేటి కార్తీక్, పరమానందరెడ్డి, వల్లంల వెంకటయ్య,ఆరెగంటి అబ్బయ్య, ముద్దం శ్రీను, నేనావత్ కిషన్, గీత, సరిత, జయమ్మ, వనజాక్షి,వేనమ్మ,జయమ్మ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 30 గొర్రెల మృతి

చిట్యాల, మే 27 : మండలంలోని వెలిమినేడులో వీధి కుక్కల దాడిలో 30 గొర్రెల మృతి చెందాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వెలిమినేడుకు చెందిన ఈరటి మల్లేశ్ తన గొర్రెలను బావి వద్ద కొట్టంలో ఉంచి ఆదివారం రాత్రి బంధువుల ఊరికి వెళ్లాడు. రాత్రి సమయంలో వీధి కుక్కలో కొట్టంలో గొర్రెలపై దాడి చేయడంతో 30 గొర్రెలు మృతి చెందగా మరో 12 గొర్రెలకు తీవ్రంగా గాయపడ్డాయి. మృతి చెందిన గొర్రెల విలువ దాదాపు 3 లక్షలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

మహిషాసురమర్ధిని అమ్మవారి జాతర ప్రారంభం

అడవిదేవులపల్లి, మే 27: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కొలువైన మహిషాసురమర్ధిని అమ్మవారి ఆలయ జాతర సోమవారం ప్రారంభమైంది. జాతరకు తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాల నుంచి భక్తులు తరలి వస్తుంటారు. ప్రతి ఏడాది మే చివరి వారంలో జాతరను నిర్వహిస్తుంటారు. సోమవారం పుట్టాను కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం పుట్ట బంగారం, 29న జలబిందెలు, 30న శిడిమాను, 31న కుంకుమ బండ్లు, జూన్ 1న దుర్గమ్మ బలి, 2న ఈదమ్మ బలి, 3న దీవెన బండారి కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

- కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్

గుర్రంపోడ్, మే 27: నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్ గౌడ్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే ఎంవీ ఆక్ట్ రూల్స్ ప్రకారం తల్లిదండ్రుల పై కూడా కేసు నమోదు చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అందరూ సహకరించాలని కోరారు.ఆయన వెంట ఎస్ఐ బి.శివప్రసాద్ అన్నారు.

కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు

హాలియా, మే 27: ఈ నెల 26న కురిసిన ఆకాల గాలివానకు అనుముల మండలంలో ఇబ్రహీంపేట గ్రామ శివారులో11 కేవీ ఫీడర్ కింద 15 విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో వలన విద్యుత్ శాఖకు రూ. 2 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు ఏఈ శ్రీనివాస్ నాయక్ సోమవారం తెలిపారు. దెబ్బతిన్న స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

కోటేశ్వరస్వామి కల్యాణోత్సవం

నల్లగొండ డీవీఎం కళాశాలలో యలమందల కోటేశ్వరస్వామి స్వామి, అమ్మవారి కల్యాణోత్సవం

రామగిరి, మే 27: వైశాఖ మాసం సోమవారం పురస్కరించుకుని నల్లగొండలోని చర్లపల్లిలోని డీవీఎం విద్యా సంస్థల ప్రాంగణంలోని యలమందల కోటేశ్వరస్వామి ఆలయ 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం శ్రీపార్వతి కోటేశ్వరస్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. అనంతరం అన్నదానం చేశారు. రాత్రి చర్లపల్లిలో స్వామి, అమ్మవార్ల ఊరేగించారు. పూజల్లో డీవీఎం విద్యా సంస్థల నిర్వాహకులు దొడ్డా నాగరాజు- శాంతకుమారి, దొడ్డా శాంతికుమార్-నందిని, దొడ్డా సాయిసంజయ్- అతిథి, దొడ్డా శ్రావ్య, సూపరింటెండెంట్ చొల్లేటి శ్రీధర్, అధ్యాపకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
PIAGGIO APE CITY NXT+ CNG BS6 TS29TB7199
TATA ACE GOLD PETROL CX CLB BS6 TS29TB4840
Cell No. 7337351819
D No.797, 1st Floor, Bharath Reddy Complex, Opp: MRO Office, Main Road, Kodad-508206

WANTED
★అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

వధువు కావలెను
డైరెక్టు: కోమట్ల అమ్మాయి కావలెను: 1, 2 కొమట్ల అబ్బాయి 36, MSc., MEd ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం, M9HB, మునుగోడు రోడ్ నల్లగొండకు వ్రాయండి. 9121325068.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777636 | తుంగతుర్తి : 9182777638

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్

- నల్లగొండలో జిల్లాలో 66.75 శాతం ఓటింగ్ నమోదు
- నార్కట్‌పల్లిలో స్వతంత్ర అభ్యర్థి అశోక్‌పై కాంగ్రెస్ కార్యకర్తల దాడి

నల్లగొండ, మే 27: నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం నల్లగొండ జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కాగా సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగింది. నార్కట్‌పల్లిలో స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌పై కాంగ్రెస్ కార్యకర్తల దాడి మినహాయిస్తే అన్ని ప్రాంతాల్లోనూ ప్రశాంతంగానే కొనసాగింది. జిల్లాలో మొత్తం 80,871 మంది ఓటర్లు ఉండగా 97 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. అయితే ఉదయం 10 గంటలకు 8,049(9.95 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా మధ్యాహ్నం 12 గంటల వరకు 21,789(26.94 శాతం) మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండు గంటల వరకు 38 365(47.44శాతం) మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా సాయంత్రం నాలుగు గంటల వరకు 53 981(66.75శాతం) తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మిర్యాలగూడలో 73.22 శాతం పోలింగ్

మిర్యాలగూడటౌన్ : మిర్యాలగూడ నియోజకవర్గంలో 73.22శాతం పోలింగ్ జరిగింది. మొత్తం 24,320 మంది ఓటర్లు ఉండగా 17,806మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మిర్యాలగూడ మండలంలో 73శాతం, దామరచర్ల మండలంలో75.39, మాడ్గులపల్లి మండలంలో79 శాతం, వేములపల్లిలో 74.02 శాతం, అడవిదేవులపల్లి 72.53 శాతం మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. నాగార్జున డిగ్రీ కళాశాలలోమాజీ ఎమ్మెల్యే నల్లమోతుభాస్కర్‌రావు ఆయన తనయుడు నల్లమోతు సిద్ధార్థతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్నారు. మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతుభాస్కర్‌రావుతో కలిసి మిర్యాలగూడ, వేములపల్లి, మాడ్గులపల్లిలో పోలింగ్ సరళిని పరిశీలించారు.


చిట్యాలలో ఓటింగ్ సరళిని తెలుసుకుంటున్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నాగార్జున సాగర్‌లో 72.30 శాతం

హాలియా : ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గంలో మొత్తం 10,892 మంది ఓటర్లకు 7,875 మంది ఓటేశారు. హాలియా, తిరుమలగిరి సాగర్ మండల కేంద్రాల్లో సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు బారులు తీరడంతో తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో సాయంత్రం 5.30 వరకు, హాలియాలో సాయంత్రం 5.50 నిమిషాల వరకు అధికారులు పోలింగ్ నిర్వహించారు. ఉదయం 11గంటలకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పట్టభద్రులు ఓటేసేందుకు భారీగా పోలింగ్ కేంద్రాల్లో తరలిరావడంతో పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్ పెరిగింది. సాయంత్రం 3గంటల తరువాత ఓటేసేందుకు పట్టభద్రులు రావడంతో హాలియాలో క్యూలైన్ పెరిగింది. అదికారులు సాయంత్రం 4గంటలకు గేట్లు మూసి కేంద్రాల్లో క్యూలైన్లో నిలబడిన వారిని మాత్రమే ఓటు వేయనిచ్చారు. గుర్రంపోడు మండలంలో అత్యధికంగా 76.36 శాతం పోలింగ్ నమోదు తిరుమలగిరి సాగర్ మండలంలో 65.91 శాతం నమోదైనది. నియోజకవర్గంలో మండలాల వారీగా ఓటింగ్ అనుముల మండలంలో 73.77 శాతం, గుర్రంపోడు 76.36, పెద్దవూర 70, నిడమనూర్ 73, త్రిపురారం 72.80, తిరుమలగిరి(సాగర్)65.91శాతం ఓటింగ్ నమోదైంది.

కలెక్టర్ హరిచందన ఎప్పటికప్పుడు పర్యవేక్షణ..

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సోమవారం కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఓటింగ్ సరళిని ఎప్పడికప్పుడు పర్యవేక్షించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేశారు. కొన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించకపోవడంతో పాటు దివ్యాంగులకు వీల్ చైర్స్ ఏర్పాటు చేయకపోవటంతో ఇబ్బంది పడ్డారు.కలెక్టర్ దాసరి హరిచందనతో పాటు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, డైట్ కళాశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నకిరేకల్ లో 74.78 శాతం నమోదు

కట్టంగూర్ : నకిరేకల్ నియోజకవర్గంలో 74.78 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 14,800 మంది పట్టభద్రుల ఓటర్లకు 11,068 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

చిట్యాలలో ఓటు హక్కు వినియోగించుకున్న నల్లగొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి

వీల్‌చైర్ లేదని దివ్యాంగురాలి ఆందోళన

నకిరేకల్ జడ్పీ హైస్కూల్‌లో విలేకరులతో మాట్లాడుతున్న దివ్యాంగురాలు సైదమ్మ

నకిరేకల్, మే 27 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా నకిరేకల్ జడ్పీ పాఠశాలలో అధికారులు నాలుగు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. అయితే మండలంలోని నోముల గ్రామానికి చెందిన గర్నకోటి సైదమ్మ పోలింగ్ కేంద్రంలో తనకు వీల్ చైర్ సౌకర్యం కల్పించలేదని కాసేపు ఆందోళన చేసింది. ఈసందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ వీల్‌చైర్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఓటరు లిస్టులో పీడబ్ల్యూడీ మ్యాపింగ్ లేకపోవడంతో అధికారులు ఇబ్బంది పడ్డారు. వెంటనే ఐసీడీఎస్ సిబ్బంది వీల్‌చైర్‌ను ఏర్పాటుచేశారు. సైదమ్మ ఓటు వేసి వెళ్లిపోయింది.

త్రిపురారంలో ఓటు హక్కు వినియోగించుకున్న ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచందర్‌నాయక్ కుటుంబ సభ్యులు

త్రిపురారం జడ్పీ హైస్కూల్‌లో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ పూర్ణచందర్‌రావు

నల్లగొండ ఆల్ఫా స్కూల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

నకిరేకల్ జడ్పీహెచ్ఎస్‌లో సిరా గుర్తు చూపిస్తున్న గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, రాజేశ్వరి దంపతులు

కనగల్‌లో ఓటు వేయడానికి వచ్చిన గ్రాడ్యుయేట్ వద్ద చంటి పాపను తీసుకొని అడిస్తున్న తానీల్దార్ జ్యోతి

కనగల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీపీ కలీంపాషా

నల్లగొండ ఎన్‌జీ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

పీఏపల్లిలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

మునుగోడులో ఓటు హక్కును వినియోగించుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం దంపతులు.

నాంపల్లిలో ఓటేసిన జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి

మునుగోడులోఓటు హక్కును వినియోగించుకున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ దంపతులు

నల్లగొండ ఎన్‌జీ కళాశాల వద్ద పోల్ చిట్టీలు అందిస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్

నల్లగొండ బోయవాడ జడ్పీ హైస్కూల్‌లో ఓటేసేందుకు వస్తున్న దివ్యాంగుడు

కనగల్ మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఓటేసి సిరా చూపిస్తున్న జిల్లా శంకర్

హాలియా జడ్పీ ఉన్నత పాఠశాలలో ఓటేసేందుకు క్యూలో ఉన్న పట్టభద్రులు

దామరచర్లలో ఓటు వేసేందుకు బారులు దీరిన పట్టభద్రులు

నల్లగొండలోని బోయవాడ జడ్పీ హైస్కూల్‌లో ..

శ్రీబాలాజీ మల్టీస్పెషాలిటీ దవాఖానలో వైద్య శిబిరం

శ్రీబాలాజీ న్యూరోకేర్, మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో నిర్వహించిన వైద్యశిబిరానికి హాజరైన రోగులు

మిర్యాలగూడటౌన్, మే 27: మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్‌కాలనీలో ఉన్న శ్రీబాలాజీ న్యూరోకేర్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో న్యూరో ఫిజిషియన్ డాక్టర్ అభిషేక్ ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి రోగులు వచ్చి పరీక్ష చేయించుకున్నారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈవైద్య శిబిరం జూన్ 6 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. స్థానికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో హాస్పిటల్ యజమాని పోశం సునీతాశ్రీనివాస్, మేనేజింగ్ పార్టనర్ గోపినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

31న అర్బన్ క్రూజర్ కారు బహిరంగ వేలం

నకిరేకల్, మే 27 : ఎక్సైజ్ కేసులో పట్టుబడిన అర్బన్ క్రూజర్ కారును ఈ నెల 31న స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎం. మల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు టోకెన్ అమౌంట్ రూ.2,50,000(ఈఎండీ) శుక్రవారం రోజున ఉదయం 10 గంటల లోపల నకిరేకల్ ఎక్సైజ్ స్టేషన్‌లో చెల్లించి టోకెన్ తీసుకోవాలని పేర్కొన్నారు. పాట దక్కించుకున్న అభ్యర్థి మినహా మిగిలిన వారికి టోకెన్ అమౌంట్ తిరిగి ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాల కోసం ఫోన్ : 8712658948, 8500304159 సంప్రదించాలని కోరారు.

పలు మండలాల్లో ఓటింగ్ నమోదు ఇలా..

మునుగోడు, మే 27 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ మండలంలో 73.11 శాతం ఓటింగ్ నమోదైయింది. మండలంలో 2,432 మంది ఓటర్లు ఉండగా 1,778 మంది ఓటు వినియోగించుకున్నారు.

మర్రిగూడలో 76.01 శాతం

మర్రిగూడ : మండలంలో 1,384 మంది పట్టభద్రులుంగా 1,052మంది ఓటు వేశారు.పోలింగ్ కేంద్రాన్ని చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం పరిశీలించారు. మండలంలో 76.01 శాతం ఓటింగ్ నమోదైనట్లు తానీల్దార్ బక్క శ్రీనివాస్ తెలిపారు.

కొండమల్లేపల్లిలో 72 శాతం

కొండమల్లేపల్లి : మండలంలో మొత్తం 1,156 మంది పట్టభద్రులుండగా అందులో 834 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని, 72 శాతం ఓటు నమోదైనట్లు తానీల్దార్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు సందర్శించారు.

పెద్ద అడిశర్లపల్లిలో 73.80 శాతం

పెద్దఅడిశర్లపల్లి : మండలంలో 889 మంది ఓటర్లు ఉండగా 490 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. దాంతో 73.90 శాతం ఓటింగ్ నమోదైంది. అలాగే గుడిపల్లి పోలింగ్ కేంద్రంలో మొత్తం 397 మంది ఓటర్లకు 305 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కొండమల్లేపల్లిలో..